పది రూపాయిలు తీవరం. తీసుకొచ్చిన తర్వాత ఏదయినా చీరపెట్టకపోతే బాగా యుండదు. అదొక ఖర్చు.

“మావాళ్ళను తీసుకొని రావటానికి ఖర్చు ...ఖర్చు...అంటారు. మీవాళ్ళని నాలుగుసార్లు తీసుకొని రావడం ఖర్చుకాదు. మొన్న రాముడి భారసాల కొచ్చినప్పుడు మీ చెల్లెలికి బావమఱిదికి పట్టుబట్టలు పెట్టడం ఖర్చుకాకుండాపోలు? మీ మేనల్లుడికి జీతమిచ్చి చదువుచెప్పించడం ఖర్చుకాదు కాబోలు? పెద్ద చెల్లెలికి గోవర్ధన గొలుసు చేయించడం ఖర్చు గాదు కాబోలు? మా చెల్లెల్ని తీసుకు రావటానికి వీటి అన్నిటికన్న ఎక్కువఖర్చు కాబోలు' నాకు సోరికనుకను దానిమీద నాకు ప్రేమఉంటుంది. మీకా కొందుకుంటుంది. తక్కువ నోములు నోచి ఎక్కువఫలాలు రమ్మంటే వస్తాయా? మాఅన్నయ్య;......వదినచూడండి ...... మావదిన చెల్లెలు ఎప్పుడూ యిక్కడే ఉంటుంది. తల్లిలేని పిల్లగదాయని ఒకమారు తీసుకొచ్చి పదిరోజు లుంచు కోవడంచేత కాలేదు.

“ఏంఁ! ఏమిటీ గొడవ?”

“మీకు గొడవగానే వుంటుంది”

మాధురి వెక్కి, వెక్కి ఏడవడం మొదలిడింది పాపం. ఆమెను జూచేటప్పటికి నాకు జాలివేసింది. రేపు ఉదయాన వెళ్ళి తీసుకొస్తాలే అని చెప్పేను ఆమెను దగ్గరకు లాక్కొని నావృత్తశ్రీయంతో ఆమెభాష్పధారలను తుడిచాను.

మాధురి నేత్రములు విశాలముగా ఉండి రెప్పలు లేశి పరుగెత్తుతుంట వనిన్నీ. ఆమెప్రభాసితవికసితమైన మల్లికాప్రసూనము వంటిదనీ, ఆమెవక్షస్థలము విశాలమనీ, ఆమెఅవయవములుపొష్టంగా ఉంటాయనీ ఆమెలో లాకులు స్త్రీహృదయంకంటె చంచలంగా ఉంటాయనీ, నేనుమీకు చెప్తేంటేపని గుటకలు కొట్టి సంతోషించే కంటే మీరు ఒక్కతడవ మావూరు వచ్చి చూస్తే నయం.

ఆరోజు రాత్రిపూట మాధురిరెండు, మూడు తడవలు లేచి గడియారం వంక చూడటం ఆరంభించింది కాని టైము ఎంతసేపటికీ మూడుగంటలు కాదు. ఎల్లాగో మూడు కొట్టింది గడియారం ఫలహారాలు తయారు చేసి నన్ను లేపింది. బాగా చలగా ఉండటంవల్ల నాకు లేవబుద్ధికాలేదు. చివరకు లేచికాలకృత్యములు తీర్చుకొని బజారుకు వెళ్ళాను.

“ఏమండోయి! నిన్న చెప్పినది? నెల్లూరు వెళ్ళరూ” అందిమాధురి

“వెళ్తాలే ఇప్పుడేమిటొందర?

“బలేఆశపెట్టేరే? నెల్లూరు వెళ్తారని ఫలహారాలు కూడా చేసిపెట్టాను” అన్నది నిరాశతోమాధురి.

---

## నీవుమా బావవేనా

కాకరపర్తి విశ్వనాధరావు తుల్యారామేశ్వరం

ఆవేళ ఆదివారంఅవడంచేత నేనూమా కాం తము బీదికి సికాకువెళ్ళి యింటివైపు తొంగిపప

టాము. యింతలో మాకు తోవలో చినిగి పోయిన గూడకట్టుతో చిందరవందరైన క్రాపింగుతో మాసిన గెడ్డముతో ఒకయువకుడు మాకు ఎదురై అయ్యా ఒక్కసిగరెట్టు ముక్క యిస్తారా అని దీనవచనముతో అడిగెను. అది సాయంసమయమవుటచేతనూ అప్పుడే సూర్యుడు పశ్చిమాంబుధిలో మునుగుటచేతనూ నలుదిక్కుల చీకటులు వ్యాపించుట చేతనూ ఆయువకుడు మాకు ఆనవాలు తెలియలేదు కాని సూర్యకాంతం దగ్గరకువెళ్ళి పరకాయించి కెవ్వున కేక వేసి అన్నయ్యా యీయువకుడు మనకాలేజీలో చదువుచున్న మోహన్ అన్నది కంగారుతో. నేను ఏమి బ్రదర్ మోహన్ యేమిటి యీ వేషముఅన్నాను (మోహనుడు) విచారముతో బ్రదర్ విను నేనుకూడా మీతో కాలేజీలో చదువుతూవుండగానే మాతండ్రిదగ్గరనుంచి టెలిగ్రాము వచ్చినది. అందుచేత స్కూలుమానివైచి మాయింటికి మద్రాసువెళ్ళిపోతిని నేను వెళ్ళేటప్పటికి మాతండ్రినామీద చాలాకోపముతో నీవు యిప్పుడే నాదగ్గరనుంచి యీ-రోజు మొదలుకొని నాకు కనపడవద్దని నిర్మొహమాటంగా చెప్పినాడు కాని నాకు సంగతేమిటి తెలియలేదు. అనేక విధముల బ్రతిమాలి అడిగితిని కాని ముసలి వానికి నామీదకోపం పోలేదు. పైగా నాకు ఆస్తి ఏమీ చెందకుండా వీలువ్రాసి నాయదుకు కుండా రిజిష్టరీ చేయించినాడు. సోదరా నేను బి యేస్ప్యాసయినప్పటికి యోచనా శక్తి తక్కువయి నాకన్నతండ్రిని కఠిన చిత్తుడనై, అయ్యో సోదరా కొంచము సేపు దుఃఖము తగ్గనిమ్ము. హా తండ్రిని చంపిన పాపాత్ముడుయింకనూ జీవించి మొండికట్టయు యీభూమిమీద యున్నాడు కదా! సోదరా విను నాతండ్రిని అర్ధరాత్రి వేళ కూనీచేసి ఆకంగారుతో ఆవిల్లు కాగితము పట్టుకొని పారిపోతిని — అప్పటికే గోల బయలుదేరింది మాపూరిలో మర్నాటికి నన్ను పట్టుకొని అరెస్టుచేశారు సోదరా అవిల్లుకాగితం పట్టుకొని పోయారు కేసు రుజువై నాకు సంవత్సరం కఠిన నరకం అనుభవించితిని నిన్ననే జైలునుంచి విడుదలఅయి తిన్నగాయీవూరు వచ్చినా,అన్నా వారెవరు లేకపోవుటచేతను తిండికి బట్టకు కరువై భిక్షమునకు మొదలిడితిని యీవేళనాకు నీవు కనబడితివి క్షమించు అపరాధిని అంటూ కాళ్ళమీదపడ్డాడు. మోహన్. (నేను) అయ్యో మోహన్ పరవాలేదు నేనువున్నాను రమ్మంటూ తన యింటికి తీసుకువెళ్ళాడు సుందరం. కుటుంబరావుగారికి యీసుందరం కాంతము తప్ప మరి వేరేసంతతి లేదు లెండి. కుటుంబరావుగారు గొప్పవుద్యోగము చేసి యిప్పుడు పెనషను తీసుకొంటూవున్నారు. చాలాధర్మాత్ములు అవుటచేత నున్నూ పూర్వాచారపరాయణులు అగుటచేత నూ తనకుమార్తెకు చిన్నతనంలోనే వివాహం చేసినాడు కాని యిప్పుడు కాంతంనవయౌవనవతియై విద్యుల్లతను బోలుశరీరకాంతిగలదై సుందరముగా చూపరులకాకర్షణీయమై యొప్పుచుండెను! ఇప్పటికి అయిదు సంవత్సరములైయినది, మోహనుని వసించియున్న గదిప్రక్కనే కాంతం చదువుకునే రూముండెను ఆవేళ వెన్నెలరాత్రి అవుటచేత మోహనుడు ఆరుబైట యీజీఛైరులో కూర్చొని తనభవిష్యజ్జీవితమును తలపోసుకొనుచుండెను యింతలో వెనుకనుంచిమోహన్ అ

న్న చల్లనిపిలుపొకటి అమలయ మారుతములో
లీలపై వినపడింది. మోహనునకు, పులిక్కిపడి
వెనక్కి చూచాడు మోహనుడు. ఆకుర్చీయొక్క
కొండుకోనులను ఆనుకొని తనవైపే చూస్తూనిల
బడివుండింది కాంతం, యిదేమిటి కాంతం యీలా
గొచ్చావు అర్ధరాత్రివేళ అన్నాను మోహనుడు,
నీతో ఒకవిషయం చెప్పాలని వచ్చాను. అది
కాంతం

ఏమిటాసంగతన్నాడు, మోహనుడు, కాంతం
సిగ్గుతో మోహన్ ప్రపంచంకములో స్త్రీకోరేది
ఏముందో నీకు తెలియదా మరియూ ప్రతివ్యక్తి
ఎందుకోసం తన జీవితం ధారపోస్తుందో అట్టి ప్రే
మకోసమేమో, కాంతం ఎఫ్ఫైప్యాపయి మరి
యూ వివహితవకు నీవిట్టి మాటలు చెప్పడంతో
టి నామనస్సు నీరవుచుంన్నది పిత్రు హంతకుం
డైన జననిందా పరుండనై కారాగారవాసుండ
నైన నాకు మరల నీపాపభరితమైన అశాశ్వతమై
న యీతుచ్ఛపు కోరికలు కట్టిపెట్టి భారతదేశ
కరుండనై దైవభక్తియుక్తుండనై, నాజీవితంగడ
పదలంచు కొంటిని, అని ఒక లెక్చరుకొట్టినాడు
మోహనుడు. కాంతం తలవంచుకొని హాదైవ
మా నాతండ్రి నన్నుంక గొంతుకకోసెను నా
బాల్యావస్థలో వివాహమా భర్త రాడీగా దేశ
భ్రష్టతా నేను యావన మన్మధావస్థచే క్రుంగి
దహింపబడుటా, హా భారతదేశమా నీవెన్నినీచ
ములు గలదానవు నీచురాలవు, నిర్ధయురాలవు
కాబట్టి కాముకీకాముకుల ఎడబాపుట సంకల్పిం
చితివి అంటూ హతాశయై భూమిమీదపడిపో
యింది కాంతం, ఆహా యీమె నాభార్య సూర్య
కాంతమా అయ్యో దేముడా ఎంతటి విచిత్రము
గటప అంటూ కుర్చీలోనుంచిలేచి తన కౌగిటిలో
నికి తీసుకొన్నాడు మోహనుడు. కొంతసేపటికి
కాంతం కన్నులు తెరచి నాలుగువైపులాచూచి
మోహన్ నాప్రేమైక మోహన్ అయ్యో యింక
నూ కాఠిన్యమేనా అంటూ తన బాహువల్లరని
అతని కంఠమున పెనవైచి ముద్దుల వర్షంకురిపిం
చింది కాంతం, (మో) కాంతం నేనెంత అపరాధి
ని ప్రేమాస్పదమైన భార్యను పుత్రప్రేమకలిగిన
తండ్రిని యిందరిని ఎడబాసి అభాగ్యుడనై జూద
రినై, తాగుబోతునై, చరించితినే, అయ్యో
విధాత యింతచదువు చదివి యింతబ్రతుకుబ్రతికి
యింటి వెనకాలచచ్చింది అన్నట్టు అయింది
అయింది నాబ్రతుకు కాంతం నేను ఎంతపాపినై
చరించితినో అంతకూ ప్రజాసేవకుండనై బీదజన
సహాయమే పరమావధిగ నెంచి కృతార్థునడయ్యె
దనని కంకణం కట్టుకుంన్నాడు మోహనుడు యిం
తట్లో సుందరం అక్కడకొచ్చి మోహన్ ఏమి
టా బాతాఖానీ అంటూ సిగరెట్టువెలిగించాడు
ఏమీలేదు బావా అన్నాడు మోహనుడు ఏమిటి
నీవు మాబావవా కాంతం భర్తవా అంటూ తె
ల్లబోయి చూశాడుసుందరం యింతట్లోకి లోపల
నుంచి కుటుంబరావు కాగితం ఒకటిపట్టుకొని
అమ్మా కాంతంయిదిగో నీఅత్తవారి తాలూకు.
విల్లు యీవేళ పోస్టులో వచ్చింది అంటూ అంది
చ్చాడు విల్లుమామయ్యా క్షమించరా అంటూ
కాళ్లమీద పడ్డాడు మోహనుడు ఏమి మదన
మోహనా నాయనా బాగున్నావా అటూ ఆ
నందబాష్పాలురాలుస్తూ కౌంగలించుకొన్నాడు
అల్లుడిని కుటుంబరావు అయ్యా క్షమించండి
యీ వ్యాసం యింతటితో ముగిస్తున్నాను.

# ఆచారి ఎలా తయారయాడు

పున్నమరాజు వీరరాఘవరావు.

—

చరిత్ర మహాఘోరం. ఎత్తులుచూస్తే చాలపెద్దవి. యమ్. బి. బి. యస్. చదువుదామని బి. ఏ., బి. యల్., చదువుదామనీ. మొదట ఆచారి చదువుకొనుటకు వచ్చినపుడు చాల అమాయకత్వంగా ఉండేవాడు. కాలచక్రం తిరిగింది. చిన్నవాళ్లు పెద్దవాళ్ళవడం సహజమే. ఆచారి వయస్సులో చిన్నవాడేకాని గుణములలో భీష్ముడనియే చెప్పవచ్చును కబుర్లువూస్తే ఎప్పుడును కాఫీహోటలునకు వెళ్ళనట్లు సిగరెట్లు కాల్చనట్లు కిల్లీలు వేయనట్లు చెపుతాడు. కాలచక్రం మారడంవల్ల ఈవిషయాల్లో కూడా అసమాన ప్రజ్ఞావంతు డనిపించుకున్నాడు. తండ్రి, పాపం మావాడు బుద్ధిగా విజయనగరంలో చదువుకుంటున్నా డనుకొనేవాడు. ఆచారి చదువు విషయములో చూస్తే ఎప్పుడును స్కూలుముఖమే ఎరుగడు. ఆచారికి ఒకగది. హోటల్లో భోజనం. ఆగదిలో చదువు, పడక. ఆగదికెదురుగుండా ఒక ప్లీడరుగారు ఉండేవారు. వారిది చాలా పెద్దకుటుంబం. ఆకుటుంబంలో ఒకపిల్ల ఉన్నది. సుమారు ఇరువది సంవత్సరములుంటాయాపిల్లకి. ఆమె కొంచెమాంగ్లభాష నేర్చుకొంది. పేరు "లలిత" ఒకమాటాచారాపిల్లని చూచాడు. ఆపిల్లని ప్రేమించేడు. ఆపిల్లకూడా ఆచారిని ప్రేమించింది. ఆచారి ఒక కాగితముమీద ప్రేమాస్పదముకు సూచించుసంగతి వ్రాసి ఆపిల్ల గదిలోకి విసరేను. ఆపిల్ల ఆఉత్తరమును చూచి ఇట్లని చదివెను.

మై డియ్యర్ లవ్,

నిన్ను చూచినది మొదలు నామనస్సు నాలో లేదు. నామనస్సును నీవు దొంగలించితివి. ఇకదాచనేల. నన్ను నీవానిగ జేసుకొనుము.

ఇట్లు నీప్రియుడు,

ఆచారి.

ఈవుత్తరము చూడగానే లలితకు సినీమాయింజను వేడెక్కినట్లు వేడెక్కింది. లవ్ ఈజ్ బ్లైన్డ్. ఎవరికైనా ప్రేమఅంటే స్వర్గలోకమే. వెంటనే లలిత ఒక కాగితమునుతీసి ఇట్లని వ్రాసి ఆచారి గదిలోనికి విసరింది.

మై డియ్యర్ లవర్,

నీ ఉత్తరము చూచితిని. నీయిష్టమే, నాయిష్టము ఈరాత్రి పది గంటలకు బూవయ్యగారి తోటలోనికి రమ్ము.

ఇట్లు నీప్రియురాంగ

"లలిత"

ఈవుత్తరం ఆచారి చూచి అపరిమితానందు డైపోయాడు. ఒడలు మరచిపోయేడు. ఈరాత్రి స్వర్గంలోనికి వెళతాం అనుకున్నాడు ఆచారి. రాత్రికోసం ఎదురు చూస్తున్నాడు. వేగరమే హోటలుకు వెళ్ళి భోజనం చేశాడు. లలితకూడా భోజనం చేసింది. ఒక గ్లాస్కోచీర, సిల్కురవిక ధరించింది. ముఖాన్న ఫేస్‌పౌడరు రుద్దింది. తోటలోనికి వెళ్ళింది. ఆచారి ఒక లుంగీ, ఒక సిల్కుషర్టు, కలకత్తా స్లిప్పర్సు ధరించేడు నోట్లో కిల్లీ పెట్టేడు సిగరెట్టు కాలుస్తూ తోటలోకి వెళ్ళేడు. ఇద్దరు తోటలోనికి సమావేశమైనారు. వారిద్దరు కొంచెపు సరస సల్లాపాల్లో మునిగేరు. ఇద్దరు